# బీఆర్‌ఎస్‌లోకి జోరుగా చేరికలు

- ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో.. • బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులై..



అడ్విలింగాల్, వెంకటాపూర్ గ్రామస్తులకు కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సురేందర్

సదాశివనగర్, నవంబర్ 3: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నేతలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారు. మండలంలోని ఉత్తునూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్(సుభాష్‌రెడ్డి) వర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, సదాశివనగర్, మర్కల్‌కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు, యువకులు పెద్దసంఖ్యలో ఎమ్మెల్యే సురేందర్ సమక్షంలో శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం ఉత్తునూర్ గ్రామాన్ని మరింత అభివృ ద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ నుంచి కొత్తగొల్ల రమేశ్, మహిపాల్, మోహన్, రాజు, శ్రీనివాస్, గంగారాం, మహేందర్ బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుడ్ల శ్రీకాంత్, సర్పంచ్ సాయవ్వా రాములు, ఎంపీటీసీ రాంచందర్ రావు, విండో చైర్మన్ ప్రభాకర్ రావు, ఉప సర్పంచ్ శివాపాటిల్, విజయ డెయిరీ అధ్యక్షుడు దోడ్లే నరేందర్ రావు, జిల్లా నాయకుడు పరమేశ్ గుప్తా, మండల నాయకుడు శ్రీనివాస్ గౌడ్, యూత్ నాయకుడు మొగుళ్ల కార్తీక్ గౌడ్, పబ్బ సంజీవ్, గోగునూరి బాలయ్య, సంతోష్ రావు, ఇమ్రాన్, శ్రీకాంత్, రాజు, డిష్ నర్సాగౌడ్, వినోద్, రబ్బాని, నిట్టూరి వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు. సదాశివనగర్‌లో కుర్మ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మర్కంటి బుచ్చన్న, మండల నాయకుడు డోకూరి రాంరెడ్డి, సదాశివనగర్ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు మొయినుద్దీన్, విండో డైరెక్టర్ ఏనుగు జనార్దన్‌రెడ్డి, వడ్ల రాజేందర్, బంజే కుమార్, సురేశ్ గుప్తా, నాయిని సాయన్న, గైని రమేశ్, రాజాగౌడ్, మర్కంటి బుచ్చన్న, డోకూరి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తునూర్ నుంచి ఇతర పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరేందుకు కృషిచేసిన రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు పరమేశ్ గుప్తా, ఉత్తునూర్ రాంచందర్‌రావు, రాములు, దోడ్ల నరేందర్ రావు, శ్రీనివాస్ గౌడ్, కార్తీక్ గౌడ్, శివాపాటిల్, గుడ్ల శ్రీకాంత్, పబ్బ సంజీవ్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలని ఆయన సూచించారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన మర్కల్ గ్రామ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు



ఎమ్మెల్యే సురేందర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న ఉత్తునూర్ గ్రామ మహిళలు



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న యూత్ నాయకడు రాజ్‌కుమార్

**అడ్విలింగాల్, వెంకటాపూర్ గ్రామాల యువకులు..**

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 3: మండలంలోని అడ్విలింగాల్, వెంకటాపూర్ గ్రామ యువకులు ఎమ్మెల్యే సురేందర్ సమక్షంలో ఎల్లారెడ్డిలోని పార్టీ కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ తిరుగుతూ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించాలన్నారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి బల్దియా చైర్మన్ కుడుముల సత్యనారాయణ, బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు జలంధర్‌రెడ్డి, ఆదిమూలం సతీశ్‌కుమార్, ఎల్లారెడ్డి, వెల్లుట్ల సొసైటీల చైర్మన్లు ఏగుల నర్సింహులు, పటేల్ సాయిలు, బీఆర్‌ఎస్ నాయకులు సుతారి సాయిలు, రవీందర్‌గౌడ్, వెంకటాపూర్ ఉపసర్పంచ్ శివకుమార్, జీవన్, వెంకటాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్, కంచుమల్లె మహేందర్, బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు శ్రీనివాస్, రవీందర్, నారాయణ, లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ చందనగిరి పర్వయ్య, బీజేపీ యూత్ అధ్యక్షుడు సాయిలు పాల్గొన్నారు.

***బీఆర్‌ఎస్‌లోకి యూత్ నాయకుడు..***

రామారెడ్డి, నవంబర్ 3: బీజేపీ రామారెడ్డి మండల యూత్ ప్రధాన కార్యదర్శి కోర్పోల్ రాజ్ కుమార్ బీఆర్‌ఎస్‌లో చేరగా.. బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భానూరి నర్సారెడ్డి పార్టీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ కాసార్ల రాజేందర్, బండి శ్రీనివాస్, యూత్ నాయకులు పాల్గొన్నారు.



తాడ్వాయి మండలం ఎర్రాపహాడ్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



సదాశివనగర్ మండలం మోడెగామలో..

## ప్రచార హోరు

ఎమ్మెల్యేగా సురేందర్‌ను గెలిపించాలని కోరుతూ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పథకాలు, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు.



వంట చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న మోడెగామ ఎంపీటీసీ సుజాత



రామారెడ్డిలో..



గాంధారి మండలం గుర్జాల్ తండాలో బీఆర్‌ఎస్ నాయకులు



మోడెగామలో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

## మొదటి రోజు నామినేషన్లు నిల్



బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

ఎల్లారెడ్డి, నవంబర్ 3: ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజక వర్గానికి శుక్రవారం ఎలాంటి నామినేషన్లు రాలేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మన్నె ప్రభాకర్ తెలిపారు. కాగా.. నామినేషన్ వేసేందుకు బీఆర్‌ఎస్ పార్టీ వారు రెండు సెట్లు, ఆమ్ ఆద్మీ పార్టీ వారు ఒకటి, తెలుగుదేశం వారు ఒకటి, స్వతంత్ర అభ్యర్థి రెండు సెట్లను తీసుకెళ్లారని చెప్పారు. రిటర్నింగ్ కార్యాలయ ఆవరణలో స్థానిక సీఐ శ్రీనివాస్, ఎస్సై గణేశ్ తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## ఎస్సెస్సీ పరీక్ష ఫీజు చెల్లింపు షెడ్యూల్ విడుదల

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 3: పదో తరగతి వార్షిక పరీక్షల ఫీజు షెడ్యూలు విడుదల అయ్యిందని ఎల్లారెడ్డి ఎంఈవో వెంకటేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 17వ తేదీలోపు ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, 50 రూపాయల ఆలస్య రుసుముతో డిసెంబర్ ఒకటి, రూ.200 ఆలస్య రుసుముతో డిసెంబర్ 11, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబర్ 20వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు. రెగ్యులర్ విద్యార్థులు రూ.125, మూడు సబ్జెక్టులు, అంతకన్నా తక్కువ సబ్జెక్టులు ఫెయిల్ అయిన వారు రూ.110, ఒకేషనల్ విద్యార్థులు రూ.60 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



బ్రాహ్మణపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏవో

తాడ్వాయి, నవంబర్ 3: మండలంలోని క్రిష్ణాజివాడి, దేవాయిపల్లి, బ్రాహ్మణపల్లి, ఎండ్రియాల్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏవో శ్రీకాంత్ శుక్రవారం ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో సుర్యప్రకాశ్, తాడ్వాయి సొసైటీ కార్యదర్శి నర్సింహులు, సిబ్బంది నితీశ్‌రెడ్డి, శ్రీకాంత్, బాల్‌కిషన్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జోనల్ స్థాయి కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

గాంధారి, నవంబర్ 3: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో జోనల్ స్థాయి కబడ్డీ పోటీలకు క్రీడాకారుల ఎంపికను శనివారం నిర్వహించనున్నట్లు మండల క్రీడాభివృద్ధి అధికారి రంగ వెంకటేశ్వర్‌గౌడ్, పీఈటీ లక్ష్మణ్ రాథోడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అండర్–18 విభాగంలో ఆరు నుంచి ఎనిమిదో తరగతి, అండర్–17 విభాగంలో తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు ఎంపిక పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు పూర్తి వివరాల కోసం 9440936815 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.